Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 41] AMARAVATI, TUESDAY, 26th SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th September, 2023.

## L. A. Bill No. 41 of 2023

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CIVIL COURTS ACT, 1972.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Civil Courts (Amendment) Act, 2023. Short Title and commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Civil Courts Act, 1972 for the words "Junior Civil Judge" and "Senior Civil Judge" wherever they occurs the words "Civil Judge (Junior Division)" and "Civil Judge (Senior Division)" shall be substituted. Substitution for Junior Civil Judge and Senior Civil Judge. Act No. 19 of 1972

## STATEMENT OF OBJECTS AND REASONS

The Hon'ble Supreme Court of India in All India Judges Assn. (II) v. Union of India, (1993) 4 SCC 288 and All India Judges Assn. v. Union of India in Writ Petition (Civil) No.643 of 2015 along with SLP (Civil) Nos.6471 to 6473 of 2020, dated 19.05.2023 at Para No.42 directed all the High Courts in the following lines:

"As stated above, in India, the judiciary is unified. The designations of judges, therefore, ought to be uniform across the country. In this regard, the First National Judicial Pay Commission (FNJPC) suggested the following nomenclature to be adopted pan-India:

i. Civil Judge (Jr. Div);
ii. Civil Judge (Sr.Div);
iii. District Judge."

Their Lordships further held:

"We may only reiterate that this direction be followed by the High Courts and all the High Courts amend their designations in conformity with the suggestions of the FNJPC and SNJPC."

The Hon'ble Supreme Court in other words directed all the High Courts to change the nomenclature of the Judges of District Judiciary across India. So far as the State of Andhra Pradesh is concerned, as per the Civil Courts Act, 1972 and the A.P. State Judicial Service Rules, 2007, the Judicial Officers are being called as Junior Civil Judge, Senior Civil Judge and District Judge.

Since there are directions from the Hon'ble Supreme Court through the orders in FNJPC and SNJPC dated 19.05.2023, the matter was placed before His Lordship's the Chief Justice of Andhra Pradesh. His Lordship's, the Chief Justice referred the matter to the Hon'ble Rule Committee which met on 08.08.2023. The Hon'ble Rule Committee after considering the entire gamut of the issue relating to change of nomenclature, directed the Registry to take farther steps to re-designate

the nomenclature of the Judicial Officers of the District Judiciary from Junior Civil Judge to Civil Judge (Junior Division) and Senior Civil Judge to Civil Judge (Senior Division) to maintain the uniformity in the State. The Committee directed in the following lines:

"The Registry shall take further steps to amend the A.P. Civil Courts Act, 1972 and the A.P. State Judicial Service Rules, 2007 and other allied Acts/Rules accordingly wherever the nomenclature of the Judicial Officers mentioned as Junior Civil Judge and Senior Civil Judge."

It is now necessary to amend A.P. Civil Courts Act, 1972 and the A.P. State Judicial Service Rules, 2007. As of now, in the A.P. Civil Courts Act, 1972 and in the A.P. State Judicial Service Rules, 2007, it has been mentioned the nomenclature of Judicial Officers of the Dist., as 'Junior Civil Judge' and 'Senior Civil Judge'. In the year 2017, a Gazette, which was issued amending the Andhra Pradesh State Judicial Service Rules, 2007 vide G.O.Ms.No.29, Law (LA&J-SC.F), 28th July, 2017, mentions nomenclature of Judicial Officers simply as Civil Judge and Senior Civil Judge. It was not in conformity with the Judgment of the Hon'ble Supreme Court as stated in the above FNJPC and SNJPC cases.

Wherever the nomenclature of Judicial Officers of the District Judiciary is mentioned as Junior Civil Judge and Senior Civil Judge in the Andhra Pradesh Civil Courts Act, 1972, they are to be amended as Civil Judge (Junior Division) and Civil Judge (Senior Division) to be inconsonance with the directions of the Hon'ble Supreme Court.

The Registrar General, High Court of Andhra Pradesh has requested the Government to make necessary amendments to the Andhra Pradesh Civil Courts Act, 1972 and Andhra Pradesh State Judicial Service Rules, 2007 and also incorporate a statement that wherever either in any Act or in any Rules the nomenclature of the Judicial Officers of the District Judiciaiy is shown as Junior Civil Judge and Senior Civil Judge they shall be read as Civil Judge (Junior Division) and Civil Judge (Senior Division).

The amendments that are required are:

**For the words 'Junior Civil Judge' and Senior Civil Judge wherever they occur in Andhra Pradesh Civil Courts Act, 1972 and Andhra Pradesh State Judicial Service Rules, 2007 or in any Act or in any Rules, the words 'Civil Judge (Junior Division)' and 'Civil Judge (Senior Division)' shall be substituted.**

Accordingly, the Government have decided to amend various Sections of the Andhra Pradesh Civil Courts Act, 1972 suitably.

This Bill seeks to give effect to the above decisions.

**Y.S. JAGAN MOHAN REDDY**,
*Hon'ble Chief Minister.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**Y.S. JAGAN MOHAN REDDY,**
*Hon'ble Chief Minister.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y.S. JAGAN MOHAN REDDY,**
*Hon'ble Chief Minister.*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2023లోని 41వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972లో "జూనియర్ సివిల్ న్యాయమూర్తి" మరియు "సీనియర్ సివిల్ న్యాయమూర్తి" అను పదములు ఎక్కడ వచ్చిననూ వాటికి బదులుగా "సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్)" మరియు "సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్)" అను పదములను ఉంచవలెను. జూనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తికి బదులుగా ఉంచుట. 1972లోని 19వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

గౌరవ భారత సర్వోన్నత న్యాయస్థానము, ఎస్ఎల్‌పి (సివిల్) నెం.లు 6471/2020 నుండి 6473/2020తో పాటు రిట్ పిటిషన్ (సివిల్) నెం.643/2015లోని అఖిలభారత న్యాయమూర్తుల అసోసియేషన్ (II) వర్సెస్ భారత ప్రభుత్వము (1993) 4 ఎస్‌సిసి 288 మరియు అఖిలభారత న్యాయమూర్తుల అసోసియేషన్ వర్సెస్ భారత ప్రభుత్వము 19-05-2023వ తేదీన పేరా నెం.42లో అన్ని ఉన్నత న్యాయస్థానములను ఈ క్రింది విధముగా ఆదేశించినది:

"పైన తెలియజేసినట్లుగా భారతదేశంలో న్యాయ వ్యవస్థ ఒకే విధంగా ఉంది. అందుచేత, దేశ వ్యాప్తంగా న్యాయమూర్తుల పదవుల పేర్లు ఒకే విధంగా ఉండాలి. ఈ విషయంలో భారతదేశ వ్యాప్తంగా అనుసరించవలసిన నామ పరిభాష ఈ క్రింది విధంగా ఉండాలని మొదటి జాతీయ జ్యుడీషియల్ పే కమీషన్ (ఎఫ్ఎన్‌జెపిసి) సూచించింది:

(i) సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్);

(ii) సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్);

(iii) జిల్లా న్యాయమూర్తి."

ఇంకా వారు ఈ క్రింది విధంగా అభిప్రాయపడ్డారు:

"ఎఫ్ఎన్‌జెపిసి మరియు ఎస్ఎన్‌జెపిసి సూచనల కనుగుణంగా ఈ ఆదేశాన్ని ఉన్నత న్యాయస్థానములు పాటించాలని మరియు అన్ని ఉన్నత న్యాయస్థానములు వారి పదవుల పేరులను సవరించాలని మాత్రమే మేము పునరుద్ఘాటించవచ్చు."

ఇంకో విధంగా చెప్పాలంటే గౌరవ సర్వోన్నత న్యాయస్థానము, దేశవ్యాప్తంగా ఉన్న జిల్లా న్యాయ వ్యవస్థలోని న్యాయమూర్తుల నామ పరిభాషను మార్చాలని అన్ని ఉన్నత న్యాయస్థానములను ఆదేశించింది. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంత వరకు సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007 ప్రకారం న్యాయాధికారులను జూనియర్ సివిల్ న్యాయమూర్తి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయమూర్తిగా పిలవడం జరుగుతున్నది.

19-05-2023వ తేదిగల ఎఫ్ఎన్‌జెపిసి మరియు ఎస్ఎన్‌జెపిసి ఉత్తరువుల ద్వారా గౌరవ సర్వోన్నత న్యాయస్థానము నుండి ఆదేశాలు ఉన్నందున ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ఉంచడమయింది. గౌరవ ప్రధాన న్యాయమూర్తి సదరు విషయాన్ని 08-08-2023వ తేదీన సమావేశమైన గౌరవ నియమాల కమిటీకి నిర్దేశించారు. గౌరవ నియమాల కమిటీ, నామ పరిభాష మార్పునకు సంబంధించిన విషయాలన్నింటిని పరిశీలించిన తరువాత, రాష్ట్రంలో ఒకే రీతిగా ఉండేటట్లు చూడడానికై జిల్లా న్యాయ వ్యవస్థలోని న్యాయాధికారుల నామ పరిభాషను జూనియర్ సివిల్ న్యాయమూర్తి నుండి సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్) మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి నుండి సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్)గా పదవి పేరును తిరిగి మార్చడానికి తదుపరి చర్యను తీసుకొనవలసిందిగా రిజిస్ట్రీని ఆదేశించింది. కమిటీ క్రింది విధంగా ఆదేశించింది.

"జూనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా న్యాయాధికారుల నామ పరిభాషను పేర్కొన్నచోట, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007 మరియు ఇతర సంబంధిత చట్టములు/నియమములను ఆ ప్రకారంగా సవరించుటకు రిజిస్ట్రీ చర్యలను తీసుకోవాలి."

ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007ను సవరించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972లో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007లోను జిల్లాలోని న్యాయాధికారుల నామ పరిభాషను "జూనియర్ సివిల్ న్యాయమూర్తి" మరియు "సీనియర్ సివిల్ న్యాయమూర్తి"గా పేర్కొనడం జరిగింది. 2017వ సంవత్సరములో 2017 జూలై, 28వ తేదీతో న్యాయశాఖ (ఎల్‌పి అండ్ జె-ఎస్‌సి.ఎఫ్) జి.ఓ.ఎంఎస్.నెం.29 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007ను సవరణ చేస్తూ జారీచేసిన గెజిటు న్యాయమూర్తుల నామ పరిభాషను కేవలం సివిల్ న్యాయమూర్తి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి అని పేర్కొంటుంది. అది పై ఎఫ్ఎన్‌జెపిసి మరియు ఎస్ఎన్‌జెపిసి కేసులలో తెలియజేసినట్లుగా గౌరవ సర్వోన్నత న్యాయస్థాన తీర్పునకు అనుగుణంగా లేదు.

జిల్లా న్యాయ వ్యవస్థలోని న్యాయాధికారుల నామ పరిభాషను జూనియర్ సివిల్ న్యాయమూర్తిగాను మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తిగాను ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972లో పేర్కొన్నచోట గౌరవ సర్వోన్నత న్యాయస్థానపు ఆదేశములకు మిళితమవుతూ సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్) మరియు సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్) అని సవరణ చేయవలసి ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానపు రిజిస్ట్రార్ జనరల్, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007కు తగిన సవరణలను చేయవలెనని మరియు ఏదేని చట్టములో లేదా ఏదేని నియమములలో జిల్లా న్యాయ వ్యవస్థలోని న్యాయాధికారుల నామ పరిభాష జూనియర్ సివిల్ న్యాయమూర్తిగా మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా ఉన్నచోట వారిని సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్) మరియు సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్) అని చదువుకోవాలన్న వివరణను పొందుపరచాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

అవసరమైన సవరణలు:

ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా నియమావళి, 2007లో లేదా ఏదేని ఇతర చట్టములో లేదా ఏదేని ఇతర నియమములలో ఉన్న 'జూనియర్ సివిల్ న్యాయమూర్తి' మరియు 'సీనియర్ సివిల్ న్యాయమూర్తి' అను పదములు ఎక్కడ వచ్చిననూ వాటికి బదులుగా 'సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్)' మరియు 'సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్)' అను పదములను ఉంచవలెను.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల చట్టము, 1972ను తగిన విధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుచేయుటకు ఉద్దేశిస్తుంది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.